# ఈ ఎన్నికలు పదవులు కోసం కాదు

## కార్మికుల హక్కులు రక్షణ కోసం వారి భవిష్యత్ కోసం




రాజమండ్రి,(బీఎన్ఎస్) జూలై 26:

మన పేపర్ మిల్ అభివృద్ధిలో మన కార్మికుల చెమట, శ్రమ, త్యాగం ఎంతో ఉందని కానీ దానికి తగ్గ కార్మికుల అగ్రిమెంట్ మాత్రం లేదని ఈ ఎన్నికలు పదవులు కోసం కాదని కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు పేర్కొన్నారు.

శనివారం రాత్రి ఆంధ్ర పేపర్ మిల్ వద్ద ఈ నెల 29 న జరిగే గుర్తింపు కార్మిక ఎన్నికల ప్రచారంలో భాగంగా యునైటెడ్ ప్రశీ ట్ జనరలబడి సమావేశం ఆర్ ఎస్ నాయుడు అధ్యక్షతన జరిగింది .

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ యంత్రాలు పనిచేయడానికి ముందు కార్మికుడి చేతులు పనిచేయాలి. సంస్థ అభివృద్ధి చెందాలంటే కార్మికుడి కుటుంబం కూడా సంతోషంగా ఉండాలి అంటే పేపర్ మిల్ కార్మికులందరూ యునైటెడ్ ఫ్రొంట్ గుర్తు ఉదయించిన సూర్యుడు పై ఓటు వేయాలని అన్నారు.

ఈ ఎన్నికలు కేవలం పదవుల కోసం జరిగే ఎన్నికలు కావు. మన హక్కుల కోసం... మన గౌరవం కోసం... మన భవిష్యత్తు కోసం జరిగే ఎన్నికలు అని అన్నారు.కార్మికులందరూ మమ్మలని అఖండ మెజారిటీతో గెలిపించాలని మధు పిలుపునిచ్చారు.

కార్మికుల సమస్యలు వచ్చినప్పుడు యాజమాన్యం ముందు ధైర్యంగా నిలబడే ప్రతినిధులు మనకు కావాలన్నారు.

# కృష్ణాజిల్లాలో సమ్మె విరమించిన డాక్యుమెంట్ రైటర్లు




అమరావతి (బీఎన్ఎస్ ) జులై 26: రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగాయి. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉత్తరాంధ్ర ,గోదావరి జిల్లాలు, కృష్ణ గుంటూరు రాయలసీమ ప్రాంతాల్లో దస్తావేజ లేఖరులు సమ్మెకు పిలుపునిచ్చారు. దీనిపైన రిజిస్ట్రేషన్ శాఖ ఐజి అంబేద్కర్, డీఐజీ రామారావు ప్రభుత్వ విధానాలను దస్తావేజు లేఖర్లకు కూలంకషంగా వివరించారు.

గత కొన్ని సంవత్సరాల నుంచి ఇదే వృత్తిగా జీవిస్తున్న వారికి ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని , ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా దస్తావేజు లేఖర్ల జీవనోపాధికి ఆటంకం కాదని వివరించారు. ప్రభుత్వం మరింత మెరుగైన సౌకర్యాలు ఎలా కల్పించాలి అన్న దిశలోనే రిజిస్ట్రేషన్ సౌకర్యాలను ఆధునికరిస్తుంది గానీ, దస్తావేజు లేకర్లకు ద్రోహం చేసే విధంగా ఏపీ ప్రభుత్వం లేదని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఉమ్మడి కృష్ణ లో ఉన్న దస్తావేజు లేఖర్లకు వారి నాయకులు ద్వారా సమాచారం పంపించారు. దాంతో సంతృప్తి చెందిన దస్తావేజులేఖర్లు 24 సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలో సమ్మె విరమించారు. శనివారం ఉమ్మడి కృష్ణా జిల్లాలో 1002 రిజిస్ట్రేషన్లు జరిగినట్లుగా విజయవాడ రేంజి స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ రామారావు తెలిపారు. దస్తావేజు లేఖర్లు అపోహాలకు గురికావాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం వారి పట్ల సానుకూలంగానే ఉందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అభివృద్ధి పథంలో ఏపీ ప్రభుత్వం మరింతగా ముందుకు వెళ్లేందుకు, అన్ని జిల్లాల్లోను దస్తావేజు లేఖరులు సహకరించాలని ఆంధ్రప్రదేశ్ స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ ఐజి అంబేద్కర్ తెలియజేశారు.

# ప్రధాని మోడి మన్ కీ బాత్ కు కిసాన్ మోర్చా

ప్రధాని నరేంద్రమోడీ మన్ కి బాత్ కార్యక్రమం ఖమ్మం జిల్లా కిసానమోర్చా ఆధ్వర్యంలో చింతకాని మండలం పాటర్లపాడు గ్రామం బుర్రా శ్రీను ఇంటివద్ద మండల అధ్యక్షులు కొండా గోపీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధి గా ఖమ్మం జిల్లా కిసానమోర్చా అధ్యక్షులు నరుకుళ్ళ. వెంకటేశ్వరరావు, కిసానుమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి. రమేష్ సీనియర్ నాయకులు మందనపు సుబ్బారావు మద్దిన్ని వెంకటేశ్వరరావు, మండేపూడి వేరేనాగేశ్వర్రావు. దొడ్డప్పిన్ని కృష్ణయ్య, ఏనుగుల సుమన్, కొమ్మిన్ని కృష్ణరావు, చింతనిప్పు రామారావు మరియు కొండా వెంకన్న మరియు మండల నాయకులు ఇమ్మడి సత్యనారా యణ, కొండా వెంకన్న, కోరిపల్లి శ్రీను, సిద్ధార్థ, కోయిన్ని నరసింహారావు, వేముల ఎల్లయ్య, నారపగు నరసింహారావు,బల్లి పిచ్చా రావు , మల్లేశ్వరరావు కార్యకర్తలు, రైతులు పాల్గొని ప్రధాని మోదీ సందేశాన్ని వినటం జరిగింది.



# విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ దుర్మరణం

తల్లాడ మండలంలో ఆదివారం విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ బావి వద్ద మోటారు మరమ్మతులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై ఓ యువ ఎలక్ట్రీషియన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూరు మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన రాజులపాటి ప్రశాంత్ కుమార్ (29) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం తల్లాడ మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు నర్సాని ప్రసాద్ వ్యవసాయ బావి వద్ద ఉన్న మోటారును మరమ్మతు చేసేందుకు వెళ్లాడు. మోటారును పరిశీలిస్తూ మరమ్మతులు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. విద్యుత్ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రశాంత్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. పొలం వద్ద అపస్మారక స్థితిలో పడి ఉన్న ప్రశాంత్‌ను గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. యువకుడి ఆకస్మిక మృతితో తాళ్లూరు, వెంకటాపురం గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు తల్లాడ పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

# అధిరణ్ తొలి జన్మదిన వేడుకలకు హాజరై ఆశీర్వదించిన వెంకట సాయి నగర్ కాలనీ ప్రతినిధులు




హైదరాబాద్ రామంతాపూర్: భగయత్ వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ నవీన్ కుమారుడు అధిరణ్ తొలి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా జీడీఎన్వీ వంశీ మనోహర్, కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, గౌరవ సభ్యులు రామేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఆర్. గోవింద్, జనరల్ సెక్రటరీ జి అశోక్, కోశాధికారి సి.హెచ్. శ్రీనివాస్ గౌడ్, జాయింట్ సెక్రటరీ భూపతి నరసింహ గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ విద్యాసాగర్ , ప్రవీణ్,పాల్గొని చిన్నారి అధిరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.చిన్నారి అధిరణ్ ఆయురారోగ్యాలతో, ఆనందంగా, ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నవీన్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

అనంతరం చిన్నారితో కలిసి జన్మదిన కేక్‌ను కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జీడీఎన్వీ వంశీ మనోహర్ మాట్లాడుతూ, ఇలాంటి కుటుంబ వేడుకలు కాలనీవాసుల మధ్య , బంధు మిత్రుల మధ్య, స్నేహితుల మధ్య, ,స్నేహభావం, ఐక్యత, పరస్పర అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం నవీన్ కుటుంబ సభ్యులు హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# వెంకటయ్య నాయుడు పార్ధవదేహం కు నేదురుమల్లి నివాళి



నెల్లూరు జిల్లా సైదాపురం (బి.యన్.యస్): -నెల్లూరు జిల్లా సైదాపురం మండలం తుమ్మల తలుపూరు గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు వేలూరు వెంకటయ్య నాయుడు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న వెంకటగిరి నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వేలూరు వెంకటయ్య నాయుడు నివాసం వద్దకు చేరుకోని వేలూరు వెంకటయ్య నాయుడు పార్ధవదేహంకు పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తుపరిచారు. ఆయన వెంట సైదాపురం మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నారపు రవి కుమార్ యాదవ్ మరియు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# తల్లికి వందనం లో కొందరి కి మొండి చేయి

కొత్తపేట (బీఎన్ఎస్ ) జూలై :26

ఎన్నికల సమయంలో “తల్లికి వందనం” పేరుతో ప్రతి అర్హ కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పుడు అమలు చేస్తున్న కఠిన అర్హత నిబంధనలతో కొన్ని కుటుంబాలను పథకం నుంచి బయటకు నెట్టిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వం విడుదల చేసిన అర్హత ప్రమాణాల ప్రకారం కుటుంబ నెలసరి ఆదాయం రూ. 10,000 దాటినా, నెలకు 300 యూనిట్లకు మించి విద్యుత్ వినియోగం ఉన్నా, పట్టణ ప్రాంతంలో 1000 చదరపు అడుగులకు మించిన ఇల్లు ఉన్నా, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి లేదా ఆదాయపు పన్ను చెల్లింపుదారు ఉన్నా పథకానికి అనర్హులుగా పరిగణిస్తున్నారు.

ఈ నిబంధనలతో పెద్ద సంఖ్యలో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలు పథకానికి దూరమవుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల హామీ ఇచ్చినప్పుడు చెప్పని షరతులను ఇప్పుడు విధించడం వల్ల “తల్లికి వందనం” పథకానికి ప్రభుత్వం తానే “పిండం పెట్టిందా?” అనే రాజకీయ విమర్శలు వినిపిస్తున్నాయి.

అదే సమయంలో ప్రజల్లో మరో ప్రశ్న కూడా వినిపిస్తోంది. సంక్షేమ పథకాల కోసం ప్రజలకు ఆదాయం, ఆస్తి, విద్యుత్ వినియోగం వంటి అనేక కొలమానాలు పెడుతున్న ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల పనితీరుకు కూడా ఇలాంటి పారదర్శక కొలమానాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు ఆదాయం కొలమానం అయితే, ప్రజాప్రతినిధులకు ప్రజాసేవ, హామీల అమలు, శాసనసభ హాజరు వంటి అంశాలే కొలమానం కావాలని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అసలే కుటుంబం నడపడం భారం ఉన్న ఈ రోజుల్లో ముగ్గురు, నలుగురిని కనమంటూ చెప్పటం విడ్డూరంగా ఉంది అంటున్నారు.




ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు నిబంధనలు రూపొందించవచ్చు. అయితే ఆ నిబంధనలపై తుది తీర్పు ప్రజలదేనని, ఎన్నికల సమయంలో ఓటు రూపంలో ప్రజలు తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తారని రాజకీయ విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు.

# నెల్లూరు జిల్లా యువతకు ఉద్యోగ, సాంకేతిక అవకాశాలు కల్పించండి

### - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా బి.సి.సంఘము యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మతకాల సాయి యాదవ్



నెల్లూరు జిల్లా రాపూరు (బి.యన్.యస్): -నెల్లూరు జిల్లా యువతకు ఉద్యోగ,సాంకేతిక అవకాశాలు కల్పించాలని తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ గ్లోబల్ చైర్మన్, మరియు టి.చీప్ వ్యవస్థాపకులు మతకాల సందీప్ యాదవ్ ను నెల్లూరు జిల్లా రాపూరు మండలానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా బి.సి.సంగమ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మతకాల సాయి యాదవ్ హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.

